


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
బుధవారం | 13 ఆగష్టు 2025
పేజీలు 8


# అటు రాజు... ఇటు మంత్రి



◆ టిడిపి గెలుపే ధ్యేయంగా దూకుడు,,,

◆ ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో టిడిపి జోరు

◆ పోలింగ్ బూత్ లో హోరాహోరి,,,

◆ టిడిపి విజయం కోసం నడుం బిగించిన కూటమి నాయకులు,,

◆ ముందుండి నడిపించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి, పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల పోలింగ్ చెదురుమదరు ఘటనలతో మంగళవారం ముగిసింది. పోలింగ్ సరళిని చూస్తే కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన టిడిపి అభ్యర్థి కి అనుకూలంగా పోలింగ్ జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. అయితే టిడిపి అభ్యర్థి గెలుపు కోసం అటు రాజు ఇటు మంత్రి క్యాడర్ను ముందుండి నడిపించారు. రాజు అంటే రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, మంత్రి అంటే రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి

మిగతా 2లో

## ప్రభుత్వ భూములు ఆక్రమణ అడ్డుకున్న రెవిన్యూ సిబ్బంది

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట మండలం మందపల్లి గ్రామంలో ఆక్రమణ గురవుతున్న ప్రభుత్వ భూములను రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. వివరాల్లోకెళితే మందపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 534లో కోటకొండ నరసయ్య తండ్రి పెద్ద నరసయ్య 2.27 సెంట్లు మరియు కోటకొండ ఉమా భర్త కోటకొండ జగదీష్ 1. 60 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించి చుట్టూ సిమెంట్ స్తంభాలను పాతి ఆక్రమించుకోవడానికి ప్రయత్నించగా విషయం తెలుసుకున్న రాజంపేట మండల రెవెన్యూ సిబ్బంది పోలీస్ సహకారంతో వారిని అడ్డుకున్నారు. వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకుని స్తంభాలను తొలగించి ఆక్రమణకు పాల్పడిన ఇరువురి పై కేసు నమోదు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని రెవెన్యూ సిబ్బంది పోలీస్ శాఖ హెచ్చరించారు.



## టిడిపి కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్

-దౌర్జన్యాలు దాడులకు అడ్డుకట్ట వేసాం,,

-వైసిపి అరాచకాలు సాగనివ్వం,,

-ఒంటిమిట్ట ఎన్నికల్లో ఓటేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

-టిడిపి అభ్యర్థి విజయం కోసం కృషి చేసిన కూటమి సభ్యులకు ధన్యవాదాలు

-రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు




**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** టిడిపి నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఎన్నికల్లో ఇంత దౌర్జన్యానికి దిగుతుంటే మరి వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఓటు వేసే స్వేచ్ఛ ఎవరికైనా ఉందా అని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ప్రశ్నించారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ చేసిన కృషిని ప్రజలు గుర్తించారని, అందుకే పెద్ద ఎత్తున కూటమి అభ్యర్థికి ఓటు వేశారని, గత ఎన్నికల్లో ప్రజలు గట్టి బుద్ధి చెప్పినా ప్రతిపక్ష పార్టీకి బుద్ధి రాలేదని, అందుకే ఉప ఎన్నికల్లో కూడా దౌర్జన్యాలకు, దాడులకు, బెదిరింపులకు పాల్పడి అనేకచోట్ల ఘర్షణలకు దిగే పరిస్థితి తీసుకొచ్చారని, అయితే తమ కార్యకర్తలను నాయకులను కాపాడుకునేందుకు తాము కూడా వైసీపీ కి దీటుగా స్పందించి అడ్డుకున్నామని, ఉదయం నుండి టిడిపి ఏజెంట్లను బెదిరిస్తూ వైసిపి వారు ప్రయత్నాలు కొనసాగించారని, మరి టిడిపి కార్యకర్తలను బెదిరిస్తే బెదిరే కాలం పోయిందని, అందుకే తాము కూడా దీటుగా జవాబు ఇచ్చామని ఆయన తెలియజేశారు. గత 30 ఏళ్లుగా ఒంటిమిట్ట లో ఉన్న అరాచక పాలనను తొలగించి శ్రీరాముని పాలన కావాలంటే టిడిపి విజయం సాధించాలని, అలా సాధిస్తే ఒంటిమిట్ట అభివృద్ధి సాధిస్తుందని, ఉప ఎన్నికల్లో ప్రజల నాడి చూస్తుంటే ఒంటిమిట్టకు మంచి రోజులు వచ్చాయని అర్థమవుతుందని, తప్పనిసరిగా ఒంటిమిట్టను అభివృద్ధి చేసి ప్రజల

మిగతా 2లో

## అటు రాజు,, ఇటు మంత్రి,,

**(మొదటి పేజీ తరువాయి)**రాంప్రసాద్ రెడ్డి. గత 30 ఏళ్లుగా టిడిపి జెండా ఎగరని చోట జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ఆది నుండి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లిన మండిపల్లి, చమర్తి మరియు వారి టీం కు తోడు కూటమి నాయకులు కూడా తోడవడంతో ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థికి అనుకూలంగా ఫలితాలు రానున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే ఒంటిమిట్టలో బలం బలగం అధికంగా ఉన్న వైసీపీని ఎదుర్కునేందుకు మంత్రి ఆధ్వర్యంలో పక్కా ప్రణాళికలతో విజయం కోసం నాయకులు కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారు. మరి టిడిపి అభ్యర్థికి అనుకూలంగా పోలింగ్ జరిగిందనేది తెలియాలంటే ఫలితాల వరకు ఆగాల్సిందే,,,

**ఉదయం నుండే పోటెత్తిన ఓటర్లు**

ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ స్టేషన్ల వద్ద క్యూ కట్టారు. ముఖ్యంగా మహిళలు,వృద్ధులు, వికలాంగులు తో పాటు ఇతరులు కూడా ఓటేసేందుకు ఉత్సాహం చూపించారు. నడవలేని వృద్ధులు కూడా వీల్ చైర్ సహాయంతో ఓటు వేయడం గమనార్హం. జడ్పీటీసి ఎన్నికలు ఇరు పార్టీలకు ప్రతిష్టాత్మకం కావడంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడ ఓటు ఉన్న ఓటర్లను పిలిపించడంతో ఎన్నికలలో ఓటు వేసేందుకు చాలామంది ఆసక్తి చూపించారు.

**పోలింగ్ బూతులలో నువ్వా నేనా?**

ఒంటిమిట్ట ఉప ఎన్నికలలో పోలింగ్ బూతులలో వైసిపి టిడిపి నువ్వా నేనా అనేలా తలపడ్డాయి. సమస్యాత్మక బూత్ లలో చిన్న చిన్న సంఘటనలు చోటు చేసుకున్న పోలీసులు జోక్యంతో సద్దు మనిగాయి. మొత్తానికి ఒంటిమిట్ట ఎన్నికలు మాత్రం ఇరు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో గెలుపు కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**రాజంపేట, మేజర్ న్యూస్:** 220 కేవీ కడపలో మరియు రాజంపేట బ్రాహ్మణపల్లి లో గల సబ్ స్టేషన్ నందు సిటీ మరియు సివిటి లు మారుస్తున్న కరణం గా కోడూరు 220 కేవీ సబ్ స్టేషన్ నుంచి సప్లై మారుస్తున్నాం కనుక విద్యుత్ సరఫరా లో ఏమన్నా అంతరాయాలు ఏర్పడినచో వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించ వలసినది విద్యుత్ శాఖ అధికారి ఎం.సురేంద్రనాథ్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## నేడు పుల్లంపేటలో ప్రత్యేక రెవెన్యూ పరిష్కార కార్యక్రమం

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** నేడు బుధవారం ఉదయం 11.00 గంటలకు రాజంపేట సబ్ కలెక్టర్ ఆధ్వర్యములో మండలంలోని వ్యవసాయ భూములకు సంబంధించి ప్రత్యేక రెవిన్యూ సమస్యల పరిష్కార కార్యక్రమము నిర్వహించబడుననీ, ఈ కార్యక్రమమునకు మండలములోని ప్రజలు,రైతులు తమకు సంబందించిన సమస్యల కొరకు అర్జీలు సమర్పించి మీ సమస్యలను పరిష్కరించుకోవలసినదిగా మండల తాహసిల్దార్ పుల్లారెడ్డి తెలియజేశారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రాజంపేట, మేజర్ న్యూస్:** ఆగస్టు 12. నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వారి హెచ్చరికతో అన్నమయ్య జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కరెంటు స్తంభాలు గాని పడిపోయిన విద్యుత్ తీగలను ఎవరు తాకరాదని తెలియజేశారు. అన్నమయ్య జిల్లా పరిధిలో విద్యుత్ స్తంభాలుగాని మరియు తీగలుగాని పడిపోయిన సందర్భంలో మీరు మా కంట్రోల్‌రూమ్ సెల్ నెంబర్ 9440817449కు సమాచారం ఇవ్వాల్సిందిగా పర్యవేక్షణ అధికారి విద్యుత్ శాఖ అన్నమయ్య జిల్లా తెలియజేశారు.

## టిడిపి కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్

**(మొదటి పేజీ తరువాయి)**మనసులు గెలుచుకుంటామని, మాటలు కాకుండా చేతల్లోనే తాము పని చేసి ఆధ్యాత్మిక కేంద్రాన్ని మరింత ప్రతిష్ట వచ్చేలా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఉప ఎన్నికల్లో తమకు సహకరించిన కూటమి నాయకులకు, ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అలాగే రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే మాత్రం జవాబు కూడా అంతే దీటుగా ఉంటుందని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని, తమ విజయం ఒంటిమిట్ట అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు.



# కొత్త ఆసుపత్రి కోసం ఎదురుచూపులు

**-తలుపులు తెరుచుకునేదెప్పుడు ?**

**-ప్రజలకు అందుబాటులోకి వచ్చేదెప్పుడు?**

**-నిధులు రావాల్సి ఉన్న పూర్తి చేసి తాళాలు అప్పచెప్పిన కాంట్రాక్టర్**

**-ప్రారంభించేందుకు మనసు రాని అధికారులు**






**చిట్వేలి, మేజర్ న్యూస్:** అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లు, పని పూర్తయిన ఆ తలుపులు తీర్చుకునేందుకు మాత్రం మోక్షం లభించక చిట్వేలు ప్రభుత్వ నూతన ఆస్పత్రి భవనం వెలవెల పోతుంది.వైద్యం అందించేందుకు వైద్యులు ఉన్న వారు విధులు నిర్వహించే పాత ఆసుపత్రి లో వసతులు లేక కనీసం బెడ్ పైన దుప్పటి దిండు కూడా లేని దుస్థితి. కానుపుకు వెళితే వారి దుప్పట్లు వారే తెచ్చుకుని వారి తిప్పలు వారు పడాల్సిందే. ఆ రోదన అనుభవించే ఆ గర్భకోష బాధ ఆ తల్లికే తెలుసు. అది ఎక్కడో కాదు చిట్వేలి నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి. 2014 తెలుగుదేశం ప్రభుత్వంలో చిట్వేలి లోని నాయకులు ఎంతో కష్టాలు పడి నూతన ఆసుపత్రి నిర్మించేందుకు అనుమతులు తీసుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రారంభానికి నోచుకోని ఈ నూతన ఆసుపత్రికి ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం కూటమి నాయకులు అందరూ కూడగట్టుకుని వచ్చినా నూతన ఆసుపత్రికి తలుపులు తెరుచుకుంటాయేమోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. రోగులు ఎందరో వసతులు లేని వర్షం పడితే కారే భవనంలో ప్రస్తుతం ఆసుపత్రి ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పదిపడకల ఆసుపత్రి నిర్మించారు అనుకుని ఆనందపడే లోపే అది అందని దాక్ష పండులా మారింది. ఆస్పత్రి నిర్మాణం చేపట్టేటప్పుడు కాంట్రాక్టర్ ఎన్నో ప్రయాసలు పడి కట్టారు. ఇప్పటికీ ఆ కాంట్రాక్టర్కు 70 లక్షల రూపాయల నిధులు రావాల్సిన ఉన్నా, ఆ భవనాన్ని పూర్తి చేసి తాళాలు అప్పజెప్పి ఎనిమిది నెలలు అవుతున్న ఎందుకు నూతన ఆసుపత్రిని తెరవలేదు అన్న ప్రశ్నకు సమాధానాలు లేవని పలువురు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్లు కూడా నూతన ఆసుపత్రి ఎదుట వేశారు. హమ్మయ్య త్వరలో నూతన ఆసుపత్రి ప్రారంభమవుతుంది లే అనుకున్న ఎదురుచూసే పరిస్థితులే నెలకొన్నాయి. మండలంలో ఉన్న పది పడకల ఆసుపత్రి 21 గ్రామపంచాయతీ 146 గ్రామాలకు అందుబాటులో ఉండే ఆసుపత్రి గత 10 సంవత్సరాల క్రితం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కూడా జరిగేవి. రానురాను ఆపరేషన్ థియేటర్ ని మూసేశారు. నూతన ఆసుపత్రి తలుపులు తెరుచుకుంటే పూర్తిస్థాయిలో వైద్యం అందుతుంది లే అన్న పేద మధ్యతరగతి కుటుంబాలు ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. ఆసుపత్రి అంటే అమ్మలాంటిది అని భావించే రోగులు అమ్మ తలుపులు ఎప్పుడు తెరుస్తుందోనని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులు ఎందుకు చొరవ చూపలేదు అన్న ప్రశ్న. ప్రజల కోసం ప్రభుత్వం అన్ని విధాల చేస్తామని ప్రభుత్వాలు చెబుతున్న ఇంతవరకు నూతన ఆసుపత్రి ప్రారంభం కాకపోవడానికి వెనుక కారణాలు ఎన్ని ఉన్నాయని ఆలోచింపజేసే విషయం గా మారింది. ఇకనైనా నూతన ఆసుపత్రిని తెరిచి రోగులకు అందుబాటులో వైద్యులను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందేలా చూడాలని కాన్పులు ఎక్కువ శాతం ఇక్కడే జరిగేలా కూడా ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపాలని. 24 గంటలు ఆసుపత్రి తెరిచి వైద్యం అందించేలా చూడాలని చిట్వేలి మండల ప్రజలు ఉన్నత స్థాయి అధికారులను వేడుకుంటున్నారు.



## మాజీ ఎమ్మెల్యే "కసిరెడ్డి మదన్మోహన్ రెడ్డి" పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల



**రాజంపేట,మేజర్ న్యూస్:** హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్యే "కసిరెడ్డి మదన్మోహన్ రెడ్డి" సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందగా మంగళవారం నాడు వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతినీ మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదన్మోహన్ రెడ్డి నాకు మంచి ఆప్తుడని, ఆయన చాలా మృదుస్వభావి, మితభాషి తక్కువ సమయంలో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి, నీతి నిజాయితీలతో శ్రమించిన శాసనసభ్యులు, రాజంపేట బైపాస్ రావడానికి మరియు రైల్వే స్టేషన్ అభివృద్ధికి కారకులైన వ్యక్తి అలాంటి వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం, రాజంపేట నియోజకవర్గంలో ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిది ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఆయన ఆప్తులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెలగని వీధి దీపాలు పాముల బెడదతో ప్రజలు భయబ్రాంతులు

**చిట్వేలి, మేజర్ న్యూస్:**ఎటు మల్లి నా చెమ్మ చీకటి అందులో పక్కనే గుంజన నది చుట్టూ పొలాలు మధ్యలో ఊరు ఆ ఊరిలో సుమారు 10 నుండి 12 వీధి దీపాలు వెలిగేవి ఇంటి బయటకు రావాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని పాముకాటుకు గురవుతామము భయప్రాంతులకు గురవుతూ జీవిస్తున్నారు. అదిఎక్కడ అనుకుం టున్నారా అన్నమయ్య జిల్లా ,చిట్వేలి, మండలం కెవెస్ అగ్రహారం, పంచాయతీ పాతఅగ్రహారం గ్రామంలో చోటుచేసుకుంది. సోమవారం, ఆ గ్రామంలోని వృద్ధురాలు ఇంటి బయటకు వచ్చి దారిలో వెళు తుండగా ఓ పెద్ద పాము ఎదురుగా కంటపడింది ఆమె చేతిలో ఉన్న కర్రతో అదిలించిన పైకి రావడంతో ఆమె పాము కాటుకు తృటిలో తప్పించుకుంది. వీధి దీపాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఇంటి బయటకు రావాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంజన నది పారేటప్పుడు రకరకాల విషపురుగులు గ్రామంలోకి చేరుకుంటాయని వాటినుండి రక్షణ లేక మేము జీవిస్తున్నామని ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న వీధి దీపాలు కూడా వెలిగించకుండా గ్రామపంచాయతీ అధికారులు నెమ్మకు నీరు ఎత్తన్నట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

# కలెక్టర్ ఆదేశాలు అమలు చేయని దళారులపై చర్యలు చేపట్టండి



సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరులో బొప్పాయి షేట్లు దళారులు సిండికేట్‌గా ఏర్పడి 16 రూపాయలు నుంచి ఏడు రూపాయలకు ధర తగ్గించిన ఫలితంగా రైతులు ఆందోళన చేయగా కలెక్టర్ జోక్యం చేసుకొని ఈనెల ఒకటో తేదీన రైతులతోనూ దళారి వ్యాపారులతోనూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన షేట్లుతోనూ అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ చర్చలు జరిపి ఐదో తేదీ వరకు తొమ్మిది రూపాయలు 6 వతేదీ నుండి పది రూపాయలు కొనుగోలు చేయాలని కనీస ధర నిర్ణయించారు. ఆరో తేదీ నుంచి ధర పెంచకపోగా ఒక్క రూపాయి తగ్గించి ఎనిమిది రూపాయలతో కొనుగోలు చేశారు.సబ్ కలెక్టర్ సమావేశపరిచి తొమ్మిది రూపాయలు అమలు చేయాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని దళారులను హెచ్చరించారు. కొందరు మాత్రం తొమ్మిది రూపాయలు కొనసాగించారు కానీ ఎక్కువమంది దళారులు కలెక్టర్ ఆదేశాలు దిక్కరించి ఏడు రూపాయలకు ధర తగ్గించారు. దీనికి స్పందించి సిఐటియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కోడూరు తాసిల్దార్ కి ఫిర్యాదు చేశారు. అటువంటి వారిపైన చర్యలు తీసుకుంటామని కేసులు పెడతామని హామీ ఇచ్చారు. కలెక్ట్ ఇచ్చిన ఆదేశాలు తొమ్మిది రూపాయల తగ్గకుండా పది రూపాయలతో బొప్పాయి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చెక్ పోస్ట్ లు పెట్టి ప్రతి బొప్పాయి లారీ రెవెన్యూ వారు హార్టికల్చర్ వారు మార్కెటింగ్ శాఖ వారు తొమ్మిది రూపాయలు క్రాస్ చెక్ చేసి రైతులతో మాట్లాడి నిర్ధారించుకున్న తర్వాతే లారీ పంపిస్తున్నామని తెలిపారు. దళారులు కాటా బిల్లు ఎంతవరకు కొనుగోలు చేసింది. బిల్లులు ఇవ్వడం లేదని ఆరోపించారు. టన్నుకు100 కేజీలు సూట్ పేరుతో రైతుల నుంచి ఉచితంగా దళారులు మోసం చేస్తున్నారని ఆరోపించారు. వే బ్రిడ్జిలో ఖాళీ లారీని రైతు ముందరే తూకం వేయాలని డిమాండ్ చేశారు. బొప్పాయి అరటి మామిడి వ్యాపారస్తులకు లైసెన్సులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వమే జోక్యం చేసుకొని మార్కెట్ దారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కోడూరులో అధికంగా ఉద్యానవన పంటలు పండిస్తున్నారని భారీ పల్ప్ జ్యూస్ ఫ్యాక్టరీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బొప్పాయి రైతులకు కనీస ధరఅమలు చేయకుంటే త్వరలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అమర్నాథ్ కు వినతి పత్రంఇచ్చిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ మండల సహాయ కార్యదర్శి నగరిపాటి ఆనంద్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ నాయకులు, వై ప్రేమ్ కుమార్ హరిచరణ్ బాల శివారెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించిన జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీస్ నందు రైల్వేకోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ అధ్యక్షతన 90 సంవత్సరాల ఏఐఎస్ఎఫ్ జెండాను భారత కమ్యూనిస్టు పార్టీ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ ఆవిష్కరించి. కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కామ్రేడ్ టి కృష్ణ చైతన్య మాట్లాడుతూ స్వాతంత్రం మా జన్మహక్కని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించింది.బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచింది.నాటి నుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుంది. మార్క్సిజం లెనినిజం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన ఏఐఎస్ఎఫ్ కు భారతదేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉంది. స్వాతంత్ర్యం రాకపూర్వమే తొలిరోజుల్లో బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఈ దేశం నుంచి తరిమికొట్టే ఉద్దేశంతో, యువతీ, యువకుల్లో దేశభక్తి మెండుగా నింపింది. ఆనాటి ఉద్యమాలలో సంఘానికి సంబంధించిన ఎంతో మంది యువకులు దేశం కోసం బలిదానం చేశారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యనంతరం శాస్త్రీయ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తుంది. పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, స్కాలర్‌షిప్‌ల మంజూరు, కాస్మోటిక్ చార్జీల పెంపు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై నిరంతరం పోరాటాలు సాగిస్తోంది. ఐక్య ఉద్యమాలను నిర్మించి, కలిసి వచ్చే ఇతర సంఘాలతో విద్యార్థుల సమస్యల పట్ల దూసుకుపోతుంది. "చదువుతూ పోరాడు..పోరాడి సాధించు.." నినాదాలతో విద్యార్థులకు మరింత చేరువ అవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను చీల్చిచెండాడుతూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ సమస్యల సాధన కోసం విశేషంగా కృషిచేసిన ఘనత ఏఐఎస్ఎఫ్‌కే దక్కింది. రాష్ట్ర, కేంద్ర బడ్జెట్‌లలో విద్యకు ఎక్కువ నిధులు కేటాయించి, విద్య సామాన్యులకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాలకు పలుమార్లు కనువిప్పు కల్గించింది. ఎప్పటికప్పుడు విద్యా వ్యతిరేక విధానాల మీద నిరసిస్తూ ప్రభుత్వాలను వ్యతిరేకిస్తూ విద్య అందరి హక్కు అని ఉచిత నిర్బంధ విద్యను అందరికీ అందజేయాలని పేద బడుగు బలహీన వర్గాలకు విద్య అందరిని ద్రాక్షగా మారుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కాషాయీకరణ చేసే విధంగా అడుగులు వేస్తున్నారని అది మానుకోపోతే పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి ఉద్యమాల బాట పట్టాల్సి వస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రైల్వే కోడూరు భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. నియోజవర్గ కంట్రోల్ ప్యానెల్ సభ్యుడు ఎన్ యాదయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోజ్ యాదవ్, శీను, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు నరసయ్య షిరిడి సాయి విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

- కడప - బెంగుళూరు రైల్వేలైను పనులు పునఃప్రారంభించాలి
- బిటీ కళాశాల ఆస్తులను పరిరక్షించి కళాశాలను అభివృద్ధి చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్ డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రెండవ మహాసభలు మదనపల్లి వేదికగా రెండు రోజులపాటు నిర్వహించుకున్నారు.మంగళవారం ఈ మహాసభలు ముగిసిన సందర్భంగా జిల్లా నూతనంగా కార్యదర్శి,సహాయ కార్యదర్శి,కార్యవర్గంతోపాటు జిల్లా సమితి సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కార్యదర్శిగా ఎన్నికైన పి.మహేష్ మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగిన ఈ మహాసభలలో జిల్లా సమగ్ర అభివృద్ధిపైన సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు. రాబోవు రోజుల్లో ఈ జిల్లాలో పెండింగులో ఉన్న నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని,కడప నుండి రాయచోటి మదనపల్లి మీదుగా బెంగళూరు రైల్వే లైను పనులు పునఃప్రారంభించాలని,హంద్రీ నీవా సమాంతర కాలువ తీసుకురావాలని,మదనపల్లి దాహార్తిని తీర్చడానికి నిర్మించిన చిక్కిలి సమ్మర్ స్టోరేజ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని,బిటి కళాశాల ఆస్తులను పూర్తిగా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని,కళాశాలను యూనివర్సిటీగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో ఎన్నికల్లో హామీలు ఇస్తున్నారే కాని,అధికారంలోకి వచ్చిన తర్వాత పాలకులు హామీలను గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు.మదనపల్లి నుండి నిమ్మనపల్లి,మదనపల్లి నుండి రామసంద్రం రోడ్డు ఎన్నికల ఎజెండాగానే మిగిలి పోతుంది తప్ప అభివృద్ధికి నోచుకోలేదన్నారు.మదనపల్లి నియో జకవర్గంలో భూ అక్రమాలు,దందాలు విపరీతంగా పెరిగిపోయాయని,ఏ ప్రభుత్వ ఆఫీసుకెళ్లిన లంచాల పర్వం నడుస్తుందని,గత ప్రభుత్వ హయాం కంటే పదింతలు భూకబ్జాలు పెరిగిపోయాయన్నారు.జిల్లా మహాసభల వేదికగా సుదీర్ఘంగా చర్చించి భవిషత్ కార్యాచరణ రూపొందించామని,ఈ అంశాలపైన సిపిఐ భవిష్యత్తులో అభివృద్ధి కోసం భవిష్యత్తులో పోరాటాలు కొనసాగిస్తామని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి,సిద్దిగాల శ్రీనివాసులు,దేవర,సాంబశివ,సుధీర్,నియోజకవర్గ కార్యదర్శి మురళి,జిల్లా నాయకులు రంగా రెడ్డి,జక్కల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి. మహేష్




**నందలూరు మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ అన్నమయ్య జిల్లాప్రధానకార్యదర్శిగా పి. మహేష్‌ను ఎంపిక చేశారు. నందలూరు మండల నందు విద్యాభ్యాసం నుండి ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ (ఎఐఎస్ఎఫ్) మండల అధ్యక్షునిగా తన ప్రయాణం మొదలు పెట్టి విద్యార్థుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి వారి సమస్యల కు పరిష్కారం అందివ్వడంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తిగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. అనంతరం అంచలు అంచలుగా ఎదుగుతూ పార్టీ సిద్ధాంతాలను ఒంట బట్టించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున నియోజకవర్గలో క్రియాశీలక పాత్ర పోషించింది అందరి మన్ననలు పొందారు. ప్రజల సమస్యలపై అలుపెరగని ఎన్నో పోరాటాలు చేసి వ్యక్తిగా తనకంటూ పార్టీలో పేరు సంపాదించారు. జిల్లా సహాయ కార్యదర్శిగా పార్టీ నాయకులు ఎంపిక చేయడం జరిగింది. అలా తన ప్రయాణంలో అందరినీ కలుపుకొని ముం దుకు సాగడం అసాధ్యమని లేకుండా ప్రతి సమస్యలనుపై వారి ఆలోచలతో పరిష్కార దోరణి ఆచరణలో పెట్టి ముందుకు పోవడం జరిగింది. పార్టీ మహేష్ చేసే ప్రతి కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించి ముందుకు పోతున్న పద్ధతిని పరిశీలించి నేడు జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నిక కడమ తోటి మిత్రులు, బంధువులు సంతోషం వ్యక్తం చేశారు.

# అన్నమయ్య జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నికైన టిఎల్ వెంకటేష్



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్యజిల్లాసిపిఐరెండవ మహాసభలు మదనపల్లి పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగాయి ప్రతినిధుల సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అందులో పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ ను జిల్లా కార్యవర్గ సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ ఈమధ్య కాలంలో జిల్లాలో ప్రజా సమస్యల పైన అలుపెరగని పోరాటాలు చేశానని అందుకు గుర్తించిన రాష్ట్ర నాయకత్వం రెండవసారి కార్యవర్గ సభ్యుడుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు పీలేరు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలియజేశారు కొంతమంది ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతూ అధికారులు సమస్యలు పరిష్కరించకపోతే వారు ఎవరికి చెప్పుకోవాలో తెలియక సిపిఐ ఒకటి ఉంది అని పీలేరు నియోజకవర్గంలో నా వద్దకు వస్తున్నారని వారి సమస్యలపట్లచిత్తశుద్ధితోఎవరు ఏన్ని నిర్బంధాలు నామీద పెట్టిన భయపడకుండాపేదలపక్షాననిటారుగానిలబడతానని దొంగ కేసులుకు భయపడకుండా పోరాడతానని ఆయన తెలియజేశారు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు జిల్లా పార్టీకి రాష్ట్ర పార్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగన్వాడి కేంద్రానికి జారుడుబళ్ళ వితరణ



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గల అంగన్వాడి కేంద్రానికి మానవతా సంస్థ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి చిన్నపిల్లలు ఆడుకోవడానికి జారుడు బళ్ళ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లల మానసిక ఉల్లాసం కోసం జారుడు బళ్ళను వితరణ చేయడం జరిగిందని అలాగే ముమ్ముందు మానవతా సంస్థ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 రవి నాయక్ , ఆర్థిక కార్యదర్శి నరసింహ, మానవతా సమస్త సభ్యులు సుధాకర్ రెడ్డి,నారాయణ నాయక్, ప్రకాష్ నాయక్,రజిని,తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్సిటీలో ఘనంగా యాంటీ ర్యాగింగ్ డే




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టూ బీ యూనివర్సిటీలో ఎం.ఎస్.అర్ (మిట్స్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) క్లబ్ వారి ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ డేను ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రతినిధి డాక్టర్ అర్.కల్పనా మాట్లాడుతూ మన దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలో ర్యాగింగ్ అనేది కలవరపెట్టే వాస్తవమన్నారు. ఒకప్పుడు పాఠశాల,కళాశాల అనే బేధం లేకుండా ప్రతి విద్యాలయంలో ఉండేది.దీనికి ఎంతో మంది విద్యార్థులు బలయ్యారు.అందుకే దీన్ని నిరోధించడానికి ప్రత్యేకంగా చట్టాలు సైతం తీసుకొచ్చారు.కొన్ని రోజుల తర్వాత ఫలితాలు కనిపించాయి.అంతా సక్రమంగా ఉంది అనుటకు ఎంతో గర్వంగా ఉందన్నారు.దీన్ని అరికట్టడానికి యూజీసీ,ఏఐసీటీఈ లాంటి పలు సంస్థలు అనేక రెగ్యులేషన్స్ తీసుకొచ్చాయి.వాటి పాటించని యెడల శిక్షా అర్హులవు తారన్నారు.సీనియర్ విద్యార్థులు జూనియర్ల పట్ల అభ్యంతరకరంగా,అసభ్యంగా ప్రవర్తించడం,ఇబ్బంది పెట్టడం,మత్తు పదార్థాలకు బానిసలుగా మారడం లాంటి చేపడితే విద్యార్థులు వెంటనేయూనివర్సిటీఅధ్యాపకులకు,యాజమాన్యాలకు భయపడకుం డా తెలియజేయాలని ఆమె అన్నారు.పోలీసులు ఎప్పుడు బాధితులకు చట్ట ప్రకారం న్యాయం చేయడానికి చూస్తారన్నారు.అత్యుత్సాహా నికి పోయి జైలుపాలు కావొద్దని,జీవితాలను అంధకారం చేసుకోవద్దని, సీనియర్ విద్యార్థులకు తెలియజేశారు. ఇటీవల జరుగుతున్న సైబర్ మోసాల్లో ఎక్కువగా చదవుకున్న వారే మోసపోతున్నారని,వీటిపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. యూనివర్సిటీలో యాంటీ ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేసి,ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహా లను పార్యవేక్షితున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థుల అవగాహన కోసం యాంటీ ర్యాగింగ్ ర్యాలీని నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీలోని సాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత,యాంటీ ర్యాగింగ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్,శాయిాజ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.




# విజయవంతంగా జాతీయ నులిపురుగుల అవగాహన కార్యక్రమం



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల వ్యాప్తంగా అంగనవాడి సెంటర్ నందు ఉన్నత పాఠశాల నందు, కళాశాల నందు సుండుపల్లి ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, రాయవరం ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు జాతీయ నులిపురుగుల అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. దాదాపు మండలంలోని 10300 మంది పిల్లలకు ఆల్బెండల్ జోల్ మాత్రలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుండుపల్లి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ దిలీప్ గుప్తా, డాక్టర్ ఫర్హా ఖానం, రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ శేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ నులిపురుగు లేదా "రౌండ్ వరమ్ " అనేది శరీరంలో ఉండి కడుపునొప్పి, వికారం, వాంతులు,విలేచనాలు, ఆకలి లేకుండా చేయడం, బరువు తగ్గించడం,అలసటగా రక్తహీనత ఏర్పడే విధంగా చేస్తుందని అలాగే మల ద్వారం దురదగా ఉండే విధంగా" రౌండ్ వారమ్ " నిలిపురుగు వ్యాధి లక్షణాలని అన్నారు. నులిపురుగుల నుండి రక్షణ పొందాలంటే చేతులను భోజనానికి ముందు, మల్ల విసర్జన తర్వాత సబ్బుతో శుభ్రపరుచుకోవాలని, అలాగే గోర్లను కత్తిరించుకోవాలని ఎప్పుడు శుభ్రమై నీటితో కూరగాయలు పండ్లను శుభ్రపరుచుకోవాలని బహిరంగ మలవిసర్జన చేయరాదని తప్పనిసరిగా మరుగుదొడ్లు వాడాలని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే జాతీయ నులిపురుగుల కార్యక్రమాన్ని విజయవంతంగా సహకరించిన ప్రతి పాఠశాల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు, అంగడి వాడి కార్యకర్తలకు, ఎమ్మెల్యే హెచ్ పి ఎస్ లకు, ఏఎన్ఎం లకు ఆశా వర్కర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎంపీహెచ్వో వీరనారాయణ, సిహెచ్ఓ లక్ష్మీ ప్రసన్న,ఏఎన్ఎం శశికళ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

### నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాజంపేట డిపో

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పరంగా మరియు సంస్థ పరంగా ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ 12 వ తేది మరియు 13 వ తేదీ రెండు రోజులు రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమంలో భాగంగా రాజంపేట డిపోలో మొదటి రోజు అనగా 12 న మొదటి రోజు రాజంపేట డిపోలో డిపో కార్యదర్శి రమణ మరియు రాజంపేట తాలూకా ఏపీ జెఎసి ఛైర్మన్ వెంకటరమణ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంనిర్వహించడం జరిగింది. 1.వెంటనే పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలి 2.వేతన సవరణ ఆగిపోయి ఇప్పటికే రెండు సంవత్సరాలు పూర్తయినందున వెంటనే ఐఆర్ ప్రకటించాలి 3. గవర్నర్పేట-2 డిపో డిపో స్థలాన్ని లు లు సంస్థకు ఇచ్చిన జీవోను ఉపసంహరించుకోవాలి 4.పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ఇవ్వాలి 5.ఆర్టీసీలో సుమారు 8000 ఖాళీలను డైరెక్ట రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలి 6. గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలి 7. గ్యారేజ్



ఉద్యోగులకు కొత్త పనిముట్లు అందజేయాలి 8.మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్ల సంరక్షణ సెలవు మంజూరు చేయాలి 9. ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీతం ఇవ్వాలి 10. ఈ హెచ్ ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని అమలు చేయాలి 11. ఎలక్ట్రిక్ బస్సులను స్వయంగా ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలి 12. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ పరంగా వేతనాలు ఇవ్వాలి 13. తీవ్రమైన అనారోగ్య కారణాలతో బాధపడుతున్నఉద్యోగులకు ఓడి లను కేటాయించాలి 14. ఉద్యోగుల అవసరాన్ని ఈఓఎల్ ఇవ్వాలి కావున పై సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఇందులో డిపో కమిటీ వారు గ్యారేజ్ కమిటీ వారు మరియు మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగింది.

# దళితుల సమస్యలను పరిష్కరించండి

### - ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి హరి



**కలికిరి మేజర్‌న్యూస్:** దళితుల సమస్యలను పరిష్కరించాలని సిఐ అనిల్ కుమార్ కు ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి హరి ఆధ్వర్యంలో దళిత సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. కలికిరి సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ ను దళిత సంఘం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగాకలిసిశాలువాతో ఘన ంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆయనకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం సిఐ మాట్లాడుతూఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, వెనుకబడిన తరగతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలోమాలమహానాడు రాయలసీమ కార్యదర్శిచంద్రయ్య,రాయలసీమ ఉపాధ్య క్షులు గుండా మనోహర, మాల మహానాడు కార్యదర్శి మల్లెల మోహన, జిల్లా అధ్యక్షులు శివయ్య, ఈశ్వర్ గౌడ్, సురేష్ పాల్గొన్నారు.

# దేవపట్ల సర్పంచ్‌కు నివాళులు

### రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** దేవపట్ల, సర్పంచ్ ఆవుల వేణుగోపాల్ రెడ్డి భౌతిక గాయానికి రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు మంగళవారంనివాళులుఅర్పించారు. దేవ పట్ల సర్పంచ్ ఆవుల వేణుగోపాల్ రెడ్డి ఆది వారం అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ మృతి చెందారు ఈ విషయం తెలుసుకొని మంగళవారం అంత్యక్రియలు సందర్భంగా సర్పంచ్ స్వగ్రామం ఆవుల వాండ్లపల్లె కు వెళ్లి మృతదేహానికి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడి ఓదార్చారు. స్వర్గీయ ఆవుల కొండారెడ్డి, ఆయన కుమారుడు ఆవుల వేణుగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో స్వర్గీయ సుగువాసి పాలకొండ రాయుడు తో ఎంతో సన్నిహితం ఉండేదన్నారు. వేణుగోపాల్ రెడ్డి మృతి బాధాకరమని తెలియజేశారు.

## సహకార సంఘం సభ్యులుగా ఎన్నికైన అమానుల్లాకు ఘన సన్మానం

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు సింగిల్ విండో డైరెక్టర్‌గా ఎన్నికైన పీలేరుకు చెందిన ఆమానుల్లాకు ఘనంగా సన్మానం జరిగింది. శివరామపురం నౌషాద్ అధ్యక్షతన పీలేరు పట్టణం బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా ఓ మీడియా కార్యాల యంలో కార్యక్రమం జరిగింది.అమానుల్లా మాట్లాడుతూ నా మీద నమ్మకంతో గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. దాంతోపాటు సహకార సంఘం అధ్యక్షులు యల్లెల రెడ్డప్ప రెడ్డి సలహాల మేరకు సంబంధిత సభ్యులకు సహాయ సహ కారాలు అందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు.సహకార సంఘం అభివృద్ధికి సంబంధిత సభ్యులు, రైతుల ప్రయోజనాలను కాపాడటానికి శక్తి వంచన లేకుండా తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌లు గోళ్ళ కిషోర్ నాయుడు, లక్ష్మీ కాంతమ్మ, చంద్రలేఖ, షమ, రెడ్డి బాష,అల్లా బకష్, సయ్యద్ బాషా, మస్తాన్, బాబు, భార్గవ్, పలువురు ముస్లింలు,టిడిపి కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- విశ్వంలో బి.టెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపం లోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చేరిన బి.టెక్ విద్యార్థులకు మంగళ వారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి ఆధ్వర్యంలోమోటివేషన్‌సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అసోసియేట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, అసెంచర్ కంపెనీ,బెంగళూరు కే.భగవాన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రసుతం విద్యార్థులు బి.టెక్ నాలుగు సంవత్సరాలలో పోటీ ప్రపం చానికి ధీటుగా సాఫ్ట్వేరులో కోడింగ్,పైతాన్ అందులో గల అంశాలను బాగా చదవాలని, ఇంటర్వ్యూలో జావా మై ఎస్.క్యూ.ఎల్,డేటా సైన్స్ గురించి పూర్తి వివరాలు తెలిపారు. మోటివేషనల్ స్పీకర్,బెంగళూరు నుండి విచ్చేసిన నాగప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల నిజ జీవితంలో మాతృభూమి మోటి వేటివేషన్స్‌లో



భాగంగాసమాజంలోఅన్నినైపుణ్యాలను అందిపుచ్చు కోవాలని తరగతి గదిలో బోధనా ప్రక్రియ ద్వారా తనతెలివితేటలస్థాయిని పెంచుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లా డుతూ విద్యార్థులు నిరంతర క్రమశిక్షణతోపాటుకృషిపట్టుదల పెంచుకోవా లిబి.టెక్ నందుఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతితులుగా విచ్చేసిన కే.భగవాన్ కళ్యాణ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ నాగ ప్రసాద్ మోటివేషనల్ స్పీకర్,కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్ డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్‌టీఎస్ గౌస్ బాషా,విభాగాధిపతులు, అధ్యా పకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో "యువర్ వాయిస్ - యువర్ పవర్"పై అవగాహన కార్యక్రమం





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజ నీరింగ్ కళాశాల హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో "యువర్ వాయిస్ యువర్ పవర్ : డెవలపింగ్ కమ్యూనికేషన్ అండ్ లీడర్షిప్ స్కిల్స్"అనే అంశంపై మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరు ప్రెసిడెన్సీ యూనివర్సిటీ ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ ఎస్.వి.నరసింహ మూర్తి ప్రధాన అతిథిగా హాజరై, విద్యార్థులకు సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు నాయకత్వ లక్షణాల ప్రాముఖ్యతపై ప్రేరణాత్మక ప్రసంగం అందించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరచడం,సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం,మరియు బృందస్ఫూర్తితో పనిచేయడం ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలు సాధించ గలరని పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రాధాన్యమున్న యుగంలో విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం,ఆ త్మవిశ్వాసం,భాషా పటిమను పెంపొందిం చుకోవాలని సూచించారు. హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ తరహా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమభవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో విభాగాధిపతులు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా సూపర్ సిక్స్ పథకాల అమలు

- తెలుగుదేశం పార్టీ నాయకులు డి.రమేష్ రెడ్డి స్పష్టం - 35వ వార్డులో విస్తృతంగా సుపరిపాలన తొలిఅడుగు





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అత్యంత పార దర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు,స్నేహ మెడికల్స్ నిర్వాహకులు డి.రమేష్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నీరు గట్టువారి పల్లె 35వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల సుపరిపాలన తొలి అడుగుకార్యక్రమాన్నిముమ్మరంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా ఏపీలో సంక్షేమ పథకాలుఅమలవుతున్నాయన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,అన్నా క్యాంటీన్లు వంటి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శ మన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడురాష్ట్రఅభివృద్ధి,ప్రజలసంక్షేమమే ధ్యేయ ంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. అదేవిధంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మదనపల్లె నియోజకవర్గ సమగ్రఅభివృద్ధికిఅహర్నిశలుశ్రమిస్తున్నార న్నారు. మదనపల్లె పట్టణం గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలకల్పనకుఅధిక ప్రాధాన్యతని స్తున్నారనికొనియాడారు. ఎమ్మెల్యే జహా సారధ్యంలో మున్ముందు మదనపల్లి నియోజకవర్గగణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోస్థానిక టిడిపి నాయకులు ప్రసాద్ బాబు,గురు నాథ్, సదాశివ, నాగరాజ, నరసింహులు, శంకర,హరి,సూరి పాల్గొన్నారు.

# నూతన సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిని కలిసిన చల్లపల్లె,డాక్టర్ ఎన్.సేతు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి సబ్ కలెక్టరు గా సోమవారం చల్లా కళ్యాణి బాధ్యతలు స్వీకరించిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో మంగళవారం బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లె నరసిం హారెడ్డి, విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,బిజెపి నాయకులు బర్నేపల్లి రవికుమార్,పూల నాగరాజులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చల్లపల్లె నరసింహారెడ్డి,డాక్టర్ ఎన్.సేతులు మాట్లాడుతూ ఐఏఎస్ పూర్తి చేసిన అనంతరం తొలి పోస్టింగ్ మదనపల్లి సబ్ కలెక్టరుగా కళ్యాణి బాధ్యతలు చేపట్టడం శుభ పరిణామమన్నారు. ప్రజా సమస్యలను సత్వరమే పరి ష్కరించి,మదనపల్లి డివిజన్ అభివృద్ధికి బాటలు వేసి యువ అధికారిణి అందరి ప్రశంసలు అందుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి ఎదిగి,ప్రజలకు మంచి చేయాలని కోరుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కళ్యాణి మాట్లాడుతూ అందరి సహాయ,సహకారాల తో మదనపల్లి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కలకడ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బి లక్ష్మన్న



**కలకడ మేజర్‌న్యూస్:** ములకలచెరువులలో విధులు నిర్వ హిస్తు ఉన్న బి లక్ష్మన్న అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు కలకడ మండలసర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడంజరిగింది. ఈ సందర్భం గా సర్కిల్ ఇన్స్పెక్టర్ బి లక్ష్మన్న మాట్లాడుతూ కలకడ, కె.వి పల్లి మండలాలు కలకడ సర్కిల్ కు వస్తాయని ఈ సర్కిల్‌లో ఎటువంటి సమస్యలు ఉన్నాస్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, చట్ట విరుద్ధంగా ఏమీ చేయరాదని, ఫిర్యాదు మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించండి

సబ్ కలెక్టర్ సి.కళ్యాణి

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మదన పల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆమె ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు, ఓపి, ఎక్స్రే యూనిట్, ఫిజియోథెరపీ యూనిట్ తనిఖీ తోపాటు పలువురు రోగులను తమకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఏడు మంది డాక్టర్లు ఇస్తానే ముగ్గురే ఉన్నారని రోగులకు సకాలంలో వైద్య సేవలు అందడం లేదని ఇంకా పలుసమస్యలనుటిడిపి నాయకుడు మాజీ జెడ్పిటిసి రామచంద్ర సబ్ కలెక్టర్కు తెలియజేశారు. ఆమె వెంటనే స్పందించి ఆసుపత్రిలో మొత్తం డాక్టర్లు, వైద్య సిబ్బందిపనితీరు, ఓపికి ఎంతమందిలో గులాజరవుతారు, అత్యవసర కేసులు, డెలివరీలు,ఇంకాఎదురవుతున్నసమస్యలపై డ్యూటీ డాక్టర్ అమర సింహరాజు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలోడాక్టర్లసమస్యతోపాటు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట ఎంపీడీవో థామస్ రాజా, డిప్యూటీ తాసిల్దార్ నవీన్, ఆర్ఐముద్దు కృష్ణ, హెడ్నర్స్ గ్లోరీ, ఐసిటిసి కౌన్సిలర్ చంద్రమోహన్, ఎల్ టి బాలాజీ, గోవర్ధన్, వీఆర్వో నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమావేశం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండలం స్థానిక వ్యవసాయ కార్యాలయం నందుప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డిపిఎం వెంకట మోహన్ రైల్వేకోడూరు మండలంలోని మండల వ్యవసాయ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలోసిబ్బందిపనితీరుని సమీక్షించారు. తదుపరి బొజ్జవారిపల్లిలో నీ రైతుల పొలాలను పరిశీలించారు. ప్రకృతి సిబ్బంది చేస్తున్నటువంటి మోడల్స్‌నుపరిశీలించడజరిగింది అందులో ముఖ్యంగా ఏ గ్రేడ్ పిఎండిఎస్ ఎటిఎం మోడల్స్ ను పరిశీలించారు రైతులతో సమావేశం నిర్వహించి ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు రైతులందరూ ప్రకృతి సిద్ధమైన వ్యవసాయాన్ని చేయాలని సూచించారు.



## మంత్రిని కలిసిన జనసేన ప్రోగ్రాం కమిటీ సభ్యులు



**నందలూరు మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ముఖ్య నాయకుడు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని మర్యాద పూర్వ కంగా రాజంపేట జనసేన నాయ కులు ,ఉమ్మడి కడప జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు గురివిగారి వాసు కలవడం జరిగింది . రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వరలక్ష్మి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ ని రాజంపేట పార్లమెంట్ సమ న్వయకర్త అత్తికారి కృష్ణ ఆధ్వర్యంలో రాజంపేట జనసేననాయకులు,ఉమ్మడికడప జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు గురివిగారి వాసు కలవడం జరిగింది అని అన్నారు. నందలూరు మండల పరిధి లోని పార్టీ తరపున ఉన్న సమస్యలపై ఆయనతో చర్చించడం జరిగిందని అన్నారు. రాజంపేట నియోజక వర్గంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం జనసేన పార్టీ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని కోరామని తెలిపారు.

## ఉపాధి హామీ నిధులు మంజూరు చేయాలని కూలీల ఆవేదన

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : ఓబులవారిపల్లె మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు నిధుల విడుదల చేయలేదని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిధుల విడుదల ఆలస్యం కావడంతో కూలీలకు చాలా మందికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ముఖ్యంగా ఓబులవారిపల్లిలో ఈ సమస్య తీవ్రస్థాయిలో ఉన్నట్లు కూలీల ఆవేదనతో వెల్లడయింది.వారికి సక్రమంగా సరైన సమయంలో నిధులు విడుదల చేయాలని కార్మికులు కోరుతున్నారు.



# మదనపల్లెలో ప్రారంభమైన ముందస్తు స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

**– వందలాది ద్విచక్ర వాహనాలతో పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ – జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణంలో 79వ ముందస్తు స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ప్రారంభమాయ్యాయి.ఇందులో భాగంగా వంద లాది ద్విచక్ర వాహనాలతో జాతీయ జెండాలను చేతబట్టి పట్టణంలోని ప్రధాన మార్గాలలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.మంగళవారం స్థానిక పుంగనూరు రోడ్డులోని మునిసిపల్ బోర్డు వద్ద నుండి బైక్ ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు.అలాగే ఎమ్మెల్యే షాజహాన్ బాషా కూడ ద్విచక్ర వాహన ప్రదర్శనలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశ స్వాత్రంత్యం కోసం ప్రాణాలను అర్పించిన అమర వీరుల త్యాగాలను స్మరించు కుంటూ పుంగనూరు రోడ్డు,వాల్మీకి సర్కిల్,టౌన్ బ్యాంకు సర్కిల్,బెంగు ళూరు బస్టాండ్,మల్లికార్జున సర్కిల్,ఎన్.టి.ఆర్ సర్కిల్,మార్కెట్ యార్డ్,చౌడేశ్వరి కళ్యాణ మండపం వరకు ముందుకు సాగిందని పేర్కొన్నారు.అలాగే నేడు స్థానిక మిషన్ కాంపౌండ్ నుండి అనిబిసెంట్ సర్కిల్ వరకు రెండవ రోజు పదివేల మందితో ప్రదర్శన జరుగుతుందని ప్రకటించారు. అమర వీరుల త్యాగాలను గుర్తిస్తూ,వారి పేర్లు తో ప్లేకార్డు లను ప్రదర్శిస్తూ, నినాదాలతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.14వ తేది సాయంత్రం 6 గంటలకు బెంగుళూరు బస్టాండ్ నుండి టిప్పు సుల్తాన్ మైదానం వరకు వెళ్ళి అనంతరం 7.30 గంటలకు స్వతంత్ర దినోత్సవం వేడుకలు ప్రారంభమవుతాయని ప్రకటించారు.ఇందులో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు,దేశభక్తి గీతాలు ఉంటాయిన్నారు.నియోజకవర్గంలోని పలు పాఠశా లలు,కళాశాలలకు చెందిన విద్యార్థులంతా ఈ వేడుకల్లో పాల్గొంటారని స్పష్టం చేశారు. దేశానికీ ఏ సమయంలో ఐతే స్వతంత్రం వచ్చిందో రాత్రి ఆదే సమయం 12.40 నిమిషాలకు జాతీయ జెండా ఎగుర వేయడం జరుగుతుందని చెప్పారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు జరుపుకొనే జాతీయ పండుగ స్వతంత్ర దినోత్సవమని పేర్కొన్నారు.మరో రెండు రోజులపాటు ముందస్తు స్వాతంత్ర దినోత్సవ సంబరాలు జరుపుకుని సమాజానికి,జాతి ఐక్యతకు సందేశమిద్దా మని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు పాఠశాలలు, కళా శాలల యాజమాన్యాలు,లారీ ఆటో యూనియన్లు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు,పండ్ల వ్యాపారులు, ప్రభుత్వ, విద్యా సంస్థ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, మహిళలు,ఎన్.జిఓలు,ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్,అపుస్మా ప్రతినిధులు పాల్గొన్నారు.




# నాయిబ్రాహ్మణులకి అండగా కూటమి ప్రభుత్వం

**టిడిపి రాష్ట్ర నాయిబ్రాహ్మణ సాధికారిక సమితి నాయకులు మంగళ ప్రభాకర్ హర్షం - ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నాయి బ్రాహ్మణులకి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికా రక సమితి నాయకులు మంగళ ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం స్థానిక మదనపల్లి మార్కెట్ యార్డ్ ఎదుట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సంద ర్భంగా మంగళ ప్రభాకర్ మాట్లాడుతూ టిడిపి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు బార్బర్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తానని మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం,మాట నిలబెట్టుకున్నందుకు గాను అలాగే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో దేవాలయాల్లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ సోదరులకు కనీస వేతనం 20 వేలనుండి25 వేల వరకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు.అలాగే రాష్ట్రంలోని ఎండోమెంట్ దేవాలయాల్లో పాలక మండలిలోఒక నాయి బ్రాహ్మణుడిని తీసుకోవాలని జీవో తీసుకు వచ్చిన ఘనత కూటమి ప్రభుత్వం, నారా చంద్రబాబు నాయుడుకే చెల్లిందన్నారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటిరవికుమార్,బీసీసంక్షేమశాఖ మంత్రి సవితమ్మ,మదనపల్లి శాసనసభ్యులు షాజ హాన్ బాషాకి, టీటీడీపాలక మండలి సభ్యులు వైద్యం శాంతారామ్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబులకి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నాయి బ్రాహ్మణ సోదరులు,అన్నమయ్య జిల్లా నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు చింతకుంటకేశవులు,రామకృష్ణ,మంజునాథ్, నార పపాండు, పుట్టపర్తి పాండు,నాగరాజు, ఈశ్వర్, ప్రసాద్, నవీన్,రామాంజులు,అమర నారాయణ, గంగాధర్,హరీష్,శ్రీనివాసులు,అశోక్ పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**– విద్యార్థులకు బి.కొత్తకోట సిఐ గోపాల్ రెడ్డి సూచనలు**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్,మాదకద్రవ్యాలపై సిఐ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సి.ఐ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు.చాలామంది యువత సరదాగా మొదలు పెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని,కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు.ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని,డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని,క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు.విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అను మానం వచ్చినా,విక్రయి స్తున్నట్టు తెలిసిన పోలీసులకుసమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవు తుందన్నారు.



విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ,సహకారాలు అందించాలని సూచించారు.కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే టీ తాగుదాం చర్చించుకుందాం



### ఏపీజీఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి లక్ష్మి ప్రసాద్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్యనారాయణ నూతనంగా టీ తాగుతూ చర్చించుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి 16వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళ వారం వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయ ఆవరణంలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యో గులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగులకు రావలసిన పిఆర్సి అరియర్,డి. ఎ .అరియర్ వాటిని పట్టించుకోలేదు అలాగే 3 సంవత్సరాల సరెండర్ లీవ్స్ పెండింగ్ ఉన్నాయి. ఉద్యోగులను పట్టించుకోని ప్రభుత్వాలు మనకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు.ఇప్పటికేఉద్యోగులకు సుమారు 25 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా తీరుస్తారో అర్థం కావడం లేదన్నారు. , దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారం కి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు లక్ష్మి ప్రసాద్ హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకంతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాధి కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగులకు మండల కేంద్రం లో కాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలనుఇళ్లస్థలాలరూపంలోఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జామచేసుకొని ఇటు ఇల్లు, అటు ప్రభుత్వ బకాయిలు రెండు నెరవేరుతాయి అని రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు ఉద్యోగులతో చెప్పారు దీనికి అందరు ముక్తకంఠంతో ఏకగ్రీవం తెలిపారు.సత్వరం ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు మార్గాన్ని ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా ఉద్యోగులు కోరారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీప్రసాద్, వాణిజ్య శాఖ రాష్ట్ర మహిళా కార్యదర్శి హైమావతి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కరీమ్ రాయచోటి తాలూకా అధ్యక్షులు ఓ సాయికుమార్ మరియు వాణిజ్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

### రికార్డులు పరిశీలించిన చేసిన సబ్ కలెక్టర్ కళ్యాణి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం తాసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సబ్ కలెక్టర్ కళ్యాణి అకస్మిక తనిఖీ చేసి అనంతరం కార్యాలయంలోని భూమి రికార్డులను పరిశీలించారు. రెవిన్యూ కార్యాలయం నుండి ప్రజలకు సరఫరా చేస్తున్న కులం ఆదాయం నివాస సర్టిఫికెట్ల పంపిణీ, రైతులకు పాస్ పుస్తకాలు, రీసర్వే రికార్డుల పంపిణీ గురించి ఆరా తీశారు.ప్రజల నుండి వచ్చే రెవెన్యూ అర్జీలపై ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలు పరిష్క రించాలని తాసిల్దార్ ప్రదీప్ కు తెలిపారు. ప్రజల నుండి వచ్చే వినతులను నిర్లక్ష్యం చేయకుండా చూడాలన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం చేసే ఉద్యోగులపై చర్యలు తప్పవని ఆదేశించారు. అనంతరం స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలకు వెళ్లి అస్మిక తనిఖీ చేసి అనంతరం విద్యార్థులతో మాట్లాడి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమై పాఠశాల స్థితిగతులపై చర్చించారు.

# విద్యార్థులకు ఐడీ కార్డ్స్,టై,బ్యాడ్జెస్ పంపిణీ

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం దలవాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మంగళవారంమండల విద్యాశాఖ అధికారులు చక్రధర్ ,తిరుమల రావు విద్యార్థులకు గుర్తింపు కార్డ్స్,టై, పాకెట్ బ్యాడ్జెస్ పంపిణీ చేశారు. ఈసందర్భంగావిద్యాశాకాధికారులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలుకు ధీటుగా..ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడం ప్రశంస నీయమని, ఇందులో ఉపాధ్యాయులు, తల్లితండ్రుల కృషి ప్రశంసనీయమని అన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల,తల్లితండ్రుల కోరిక మేరకు.. ఇలా.టై,గుర్తింపు కార్డ్స్ అందిస్తున్నామని, విద్యార్థులతల్లితండ్రుల ,అభిరుచిని, ఆసక్తులనుగౌరవించడములో దలవాయి పల్లి పాఠశాల ముందంజలో ఉంటుందనితెలిపారు. గుర్తింపు కార్డ్స్ అందుకున్న విద్యార్థులు మిక్కిలి సంతోషించారు.





# డిప్యూటీ తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆకుల సిద్దేశ్వర రావు



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గాపదవీబాధ్యతలు స్వీకరించినఆకుల సిద్దేశ్వర రావు. ఆయన మాట్లాడుతూతహశీల్దార్ కార్యాలయంకు వచ్చిన ప్రజలకు తాము ఎలాంటి సమస్యల మీద వచ్చిన నా దృష్టికి వస్తే వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

# అంబేద్కర్ బాలికల గురుకులంలో మిగులు సీట్లను సద్వినియోగం చేసుకోండి

### - విద్యార్థినులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచన

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని చంద్రకాలనీ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5,10వతరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 38 మిగులు సీట్లను అర్హత కలిగిన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం బెంగళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ బాలికల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ఎస్సీ గ్రేడ్ -2లో మూడు సీట్లు,ఎస్సీ గ్రేడ్ -3కి 20 సీట్లు,పదో తరగతిలో ఎస్సీ గ్రేడ్ -3కి 7 సీట్లు,ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎస్సీ గ్రేడ్-2కి 5 సీట్లు,ఎస్సి గ్రేడ్-3కి 2, ఓసికి ఒక సీటు ఖాళీగా ఉన్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మల్లీశ్వరి తెలియజేశారన్నారు.కావున అర్హత కలిగిన విద్యార్థినీలు పాఠశాల కార్యాలయాలన్ని సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు.అదేవిధంగాఅనుభవంకలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన,ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో విద్యార్థినుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఇకపోతే మదనపల్లెలో స్వాతంత్ర దినోత్సవసంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయని,తొలిరోజు నిర్వ హించిన బైక్ ర్యాలీకి విశేష స్పందన లభించిందన్నారు.అదేవిధంగా పట్టణ ప్రజలు స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలోబొమ్మిశెట్టిపురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణారెడ్డి, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,కలకడ వేణుగోపాల్,బోనాసి జాన్ బాబు,బీదం గురునాథ్ యాదవ్,డి.రమేష్ రెడ్డి,ఈశ్వర్ నాయుడు,నక్కలదిన్నె శీనా నాయక్,జి.వి.నాయుడు,నయాజ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# కసిరెడ్డి మదన్మోహన్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల చంగల్ రాయులు

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్సీ, టిడిపి సీనియర్ నాయకులు బత్యాల చంగల్ రాయులు హైదరాబాద్ మహానగరంలో మాజీ ఎమ్మెల్యే కసిరెడ్డి మదన్మోహన్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా మృతి చెందగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదన్మోహన్ రెడ్డి నాకు మంచి ఆప్తుడని ఆయన చాలా మృదుస్వభావి మితభాషి తక్కువ సమయంలో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి అని నీతికి నిజాయితీలతో శ్రమించిన మంచి శాసనసభ్యులు అని, రాజంపేట బైపాస్ రావడానికి , రైల్వే స్టేషన్ అభివృద్ధికి ప్రధాన కారకులైన వ్యక్తి అని అలాంటి వ్యక్తి ఇప్పుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నాను.ఈ కార్యక్రమంలో పలు వురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మానవసేవే మాధవ సేవ - సేవా తత్వం మనందరి తత్వం

సిహెచ్ఎస్ అధ్యక్షుడు మన్నూరు భాస్కర్ రెడ్డి - ఫుడ్ కోర్టును ప్రారంభించిన తహశీల్దారు స్పందన





**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం, గ్రామపంచాయతీ ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన ఫుడ్ బ్యాంక్ ఆహార పదార్థాలు నిల్వ ఉంచే ఫ్రిడ్జ్ డ్రింకింగ్ వాటర్ ఫిల్టర్ , వస్తు వితరణ, కేంద్రాన్ని స్థానిక ఎమ్మార్వో స్పందన రెడ్డి, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తహసిల్దార్ మాట్లాడుతూ పేదల ఆకలి దాహార్తి మరియు అవసరాలను తీర్చే విధంగా సదుపాయం ఏర్పాటు చేసిన సిహెచ్ఎస్ సంస్థ సభ్యుల ఆలోచన గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని, ఇలాంటి సేవా కార్యక్రమానికి అతిథిగా విచ్చేసినందుకు తనకు సంతోషంగా ఉందని తెలియజేశారు. మరియు సిహెచ్ఎస్ సంస్థ కార్యదర్శి గాడి ఇంతియాజ్ అహ్మద్ ,మాట్లాడుతూ స్థానిక స్వచ్ఛంద సంస్థలు, యువత, పుట్టినరోజు పెళ్లిరోజు తదితర విశేష దినాలలో అన్న వితరణ కార్యక్రమం చేయు సందర్భంలో ఈ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని, మరియు మిగిలిన ఆహారాన్ని శుభ్రంగా ప్యాక్ చేసి, ఈ ఫుడ్ బ్యాంక్ ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచి అన్నార్తులకు పంపిణీ చేయబడును అన్నారు. అలాగే దాహార్తుల దాహం తీర్చే విధంగా 24 గంటలు చల్లటి త్రాగునీటి వసతి కొరకు 500 లీటర్ల వాటర్ ట్యాంక్ 50 లీటర్ల త్రాగునీరు స్టోరేజ్ అయ్యేవిధంగా వాటర్ కూలర్ ఏర్పాటు చేశామన్నారు, వస్తు వితరణ : మీ అవసరం తీరినవి ఇతరులకు ఉపయోగపడేవి ఏవేని వస్తువులు, కొత్తవి మరియు పాతవి) ర్యాక్స్ లో భద్రపరిచి అవసరార్థులకు పంపిణీ చేయ బడును అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సేవలు సద్వినియోగం చేయాలని చేసుకోవాలని వారు కోరారు. మరియు ఈ సందర్భంగా సి.హెచ్.ఎస్ సంస్థ అధ్యక్షుడు మన్నూరు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఎంత సేవ చేసినా తక్కువే, ప్రతిసారి ప్రజలకు ఉపయోగపడే విధంగా వినూతనంగా ఏదో ఒకటి చేయాలని సిహెచ్ఎస్ సంస్థ ఆలోచిస్తుంటుందని ఆయన స్పష్టం చేశారు. సంస్థ చేపట్టే సామాజిక సేవ కార్యక్రమాలలో కార్యకర్తలు సొంత పనుల కంటే ఎంతో ఉత్సాహంగా చేయడం అభినందనీయమని, సంస్థ కార్యకర్తలకు మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ ఫుడ్ బ్యాంక్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచన గత ఐదు సంవత్సరాలుగా ఉందని పంచాయతీ ప్రాంగణం వద్ద నిర్మించుకోవడానికి సహకరించిన ఉప సర్పంచ్ మహేష్ రెడ్డి,కి సంస్థ తరఫున ధన్య వాదాలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఎస్ సంస్థ కార్యనిర్వాహకులు గాలా శివారెడ్డి, అలిశెట్టి పెంచలయ్య, నాగిరెడ్డి, తిరుమలరెడ్డి, జానీ బుక్ స్టోర్ జనార్ధన, వలసని గుండాలయ్యా, వర్ణ కుమార్ రాజు, మానవతా సంస్థ కార్య నిర్వాహకులు సాయిరాం, ముని రావు, రంగారెడ్డి, స్థానిక సామాజిక కార్యకర్తలు నాయుని వెంకటరమణ,పెద్దంగారి సాయి, ఆకేపాటి వెంకటరెడ్డి, చౌడవరం సురేంద్ర రెడ్డి, పోలిశెట్టి సురేష్ బాబు, అవినాష్, సురేష్, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు. ఎల్లప్పుడూ ప్రజల అవసరాలు ప్రాంతాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ సంస్థ సభ్యుల పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ నులిపురుగుల దినోత్సవం



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు మింగించారు. మండలంలో 6754 మంది విద్యార్థులు ఉండగా 6532 మంది విద్యార్థులకు ఆల్బెండజల్ మాత్రలను సరఫరా చేశారు. మండలంలోని 16 గ్రామపంచాయతీలలోని ప్రభుత్వ పాఠశాలలు, బురకాలకోట వద్ద గల బాలికల గురుకుల పాఠశాల, ములకలచెరువులోని కస్తూరిబా బాలికల పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలను సరఫరా చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ కడుపులో ఉన్న నులిపురుగులు ఉండడంవల్ల కడుపునొప్పి రావడం, కడుపులో మంట ఏర్పడడం, బహిర్భూమి సక్రమంగా రాకపోవడం వంటి వాటితో పిల్లలు ఇబ్బందులు పడతారని వాటిని తొలగించేందుకు ప్రభుత్వం ప్రతి ఏడాది ఆల్బెండజలు మాత్రమే విద్యార్థులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# సజ్జల రామకృష్ణా రెడ్డిని కలసిన కలికిరి యువనాయకులు



**కలికిరి మేజర్‌న్యూస్:** మాజీ ప్రభుత్వ సలహాదారులుసజ్జల రామకృష్ణా రెడ్డిని కలికిరి మండల యువ నాయకులు, వైఎస్ఆర్సీపీ మండల ఉపాధ్యక్షులు వేంపల్లి బావాజీ తాడేపల్లి వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో మంగళ వారం కలిశారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణ రెడ్డి పీలేరు నియోజక వర్గం, కలికిరి మండల రాజకీయ పరిస్థితులను గురించి ఆరా తీశారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్నాయని తెలుసుకున్నారు. మండల స్థాయి, నియోజక వర్గ స్థాయిలో చేస్తున్న పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఉన్నారని, అదేవిధంగా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో పనితీరు బాగుందని వేంపల్లి బావాజీ ని అభినందించారు. మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో యువతను ముందుకు తీసుకువెళుతూ వైఎస్ఆర్సీపీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం వేంపల్లి బావాజీ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ, కలికిరి మండల రాజకీయాలను ఆయనకు వివరించారు.

# ప్రతి పౌరుడు జాతీయ ఐక్యత చాటాలి

– హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క భారతీయ పౌరుడు జాతీయ సమగ్రత మరియు జాతీయ ఐక్యత చాటుకునే ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.మంగళవారం ఉదయం అజాది కా అమృత్ మహోత్సవ్ లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం భాగంగా రాయచోటి కలెక్టరేట్ నుండి బంగ్లా సర్కిల్ వరకు జిల్లా పర్యాటక శాఖ మరియు ప్రభుత్వ వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్ర మాన్ని జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా డివిజన్, మండల కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు పాల్గొన్న విధంగాచూడాలనిఅన్నారు.భారతదేశ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపడానికి గుర్తుగా ఈ కార్యక్ర మాన్నిరూపొందించడంజరిగిందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించ డమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, డిపిఓ రాధమ్మ, రాయచోటి తాసిల్దార్ నరసింహాకుమార్, జిల్లా పర్యాటక శాఖ నాగభూషణం, జిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలన మరియు నియంత్రణ మండలి మరియు ఐసిటిసి ఆధ్వర్యంలో కృషి సంస్థ సహకారంతో మంగళవారం మీకు తెలుసా ఐఈసిపై అవగాహన ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో థామస్ రాజా లాంఛనంగా మీకు తెలుసా పోస్టర్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ చంద్రమోహన్, ఎల్ టి బాలాజీ, వెలుగు సీసీలు రమణ, నరసింహులు, కృషి సంస్థ మేనేజర్ శ్రీనివాసులు సిబ్బంది ఓ ఆర్ డబ్ల్యు ఎస్ సావిత్రి, పల్లవి, పి ఈ శోభ పాల్గొన్నారు.




# వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం




**వీరబల్లి, మేజర్ న్యూస్** : వీరబల్లి మండలం వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం గడపవచ్చని సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ దేరంగుల గణేష్ అన్నారు. మంగళవారం స్థానిక ఎస్డికెఆర్ డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం డిజిటల్ స్కిల్స్ పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు డిజిటల్ యుగంలో విద్య, ఉద్యోగం, రోజు వారి జీవితంలో రానించడానికి డిజిటల్ నైపుణ్యాలు చాలా అవసరమని తెలిపారు. బ్రాండ్ అవగాహన పెంచుకోవడానికి, సామాజిక సేవలు పెంపొందించడానికి, పరిశ్రమలు అభివృద్ధిలో డిజిటల్ సేవలుకీలకపాత్ర పోషిస్తాయ న్నారు.నేడు కమ్యూనికేషన్ స్కిల్స్ సంపాదించుకుంటే అన్ని రంగాల్లో రానించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.